# ★ గోధుమనూక ★

## పెమ్మరాజు రాధాకృష్ణ

సాధారణంగా సెలవుల్లో ఏవూరూవెళ్ళకుండా ఒకచోటే ఉండేవాళ్ళకి ఏమీతోచదు. స్కూలు పుస్తకాలు చదవ బుద్ధివెయ్యదు. అందువలన నిరుపయోగమైనవి అప్పుడు ఉపయోగంలోకి వస్తాయి. కంటికి కనపడినదాన్నితీసి, దీనితో ఏమి చేద్దామా అని, ఏమైనాకథల, నవలపుస్తకాలు దొరికితే బాగుండును - ఏవూరైనా సరదాగావెళ్ళదామాఅని అనిపిస్తుంది. ఇంకోవిచిత్రం ఏమిటంటే స్కూలు జరుగుతున్నన్నాళ్ళు ఏరోజు శెలవొస్తుందిరాఅని, ఎవడైనా చస్తేబాగుండును! వాడి మూలానైనా వస్తుందిశెలవు- అని చాలా ఆత్రంగా శెలవులకోసం ప్రతీక్షించడము, తీరా సంక్రాంతిశెలవులో, వేసంగి శెలవులో ఇచ్చాక కొన్నాళ్ళకు మళ్ళీ ఎప్పుడు స్కూలుతెరుస్తారా అని ఎదురుచూస్తుండడము అందరికీ అనుభవం,

నాకు క్రిష్టమస్‌సెలవు లిచ్చారు. స్కూలు మళ్ళీజనవరిలో ఏ 15 నో 20 నో తెరుస్తారు బోలెడన్ని శెలవుదినాలు - గడపగల శక్తిఉన్న వాడు శుభ్రంగా, హాయిగా గడపవచ్చును. కాని నాలాగ ఏవూరువెళ్ళకుండా, చదవకుండా (శెలవుల్లో ఎవ్వరూ చదవరులెండి!, గోళ్ళు గిల్లుకుంటూ, చీవాట్లుతింటూ గడిపేవాడికి స్కూలు తిరిగి ప్రారంభించడము మండువేసంగిలో నడచినడచి, వడగొట్టినవాడికి పెద్ద మఱ్ఱిచెట్టునీడ, అప్రక్కని మృదువైన సీటికాలనో, నుయ్యో దొరికినట్లేగా!

ఆనాడు దశమిశుక్రవారం' నాకు అసలు ఏమీ తోచటంలేదు, దరిద్రుడికి ఆకలిఎక్కువన్నారు, "పెద్దలు. నేను వారికంటే పెద్దవాణ్ణి కాబట్టి. పని లేనివాడికి ఆకలిహెచ్చు" అంటా. అవిధంగా 10 గం. లకి భోజనంచేసినా ఆకలివేస్తోంది. ఇంటిలో మాయమ్మ ఒక ర్తేవుంది. ఆమెకు మధ్యాహ్నం నిద్దరవ్వటంఅలవాటు, కాబట్టి పడుకుంది. మానాన్నగారు, తమ్ముడూ, చెల్లెలు ఈ వాళసాయంత్రం డీసెల్‌లోవస్తారు. నేనుఒక్కణ్ణే వున్నాను. ఈపెద్దయింటిలో, ఏమీ తోచటంలేదని మీకుచెప్పలేక నానోరు నెప్పి పెడుతోంది. క్లాసు పుస్తకాలు ఏమూలపడేశానో సరిగ్గా జ్ఞాపకంలేదు. వాటిని ఈపాటికి చెదపురుగులు ముట్టడించి తమ స్వాధీనంలో ఉంచుకు నుంటాయనుకుంటా, ఆమహా సైన్యాన్ని ఎదుర్కొవటానికి నాదగ్గిర సరిపోయినసైన్యబలంలేదు కాబట్టి వూరుకున్నాను, గడియారం మాత్రం నిశ్చింతగా టిక్‌టిక్‌మని తపస్సు చేస్తోంది. ఒంటిగంట ఠంగ్‌మనికొట్టింది నాకు ఏమైనాచేద్దామనిబుద్ధిపుట్టి వంటింటిలోకి దారితీశాను, అరటిగెలక్రొత్తది. ఏమైనాసంగ్రహిస్తే తెలిసిపోతుంది. ఎందుకుకొన్నారో తెలియదు వినా గెలకిఆడుగున ఉన్నపళ్ళు జాగ్రత్తగా చాకుతో మెదట్లోకికోసి ఐదునిమిషాల్లో మాయంచేసి తొక్కలు అటకమీదకి గిరవాటేశా. అలమారు తెరచా, ఉప్మాచేద్దామనిఉంది రెండు నిమ్మకాయలున్నాయి. పచ్చిమిరప, ఉల్లి, కరివేపాకు లున్నాయి. ఒకటోరకమైన నెయ్యిఉంది. ప్రొద్దున్న కొనుక్కొచ్చా. దాంట్లో దొంగరేటుఇంట్లో చెప్పి బేడమిగిల్చి అక్కడే కాఫీత్రాగేశా. సరే అనుకుని గోధుమనూకగాని, బియ్యపునూకగాని ఉందేమోఅని చూశా. రెండూలేవు. పోనీ ఒకవేళ ఎక్కడైనా దాచిందేమోనని ఇంకా వెతుకుతూఉంటే ఒకడబ్బా క్రిందపడిపోయింది, ఆచప్పుడుకి నాగుండెలు దడదడమన్నయ్ మా అమ్మ గబగబా లేచివచ్చి ఎలికేమోఅనుకుని ఛూ! ఛూ! మంటూవచ్చింది, తీరాచూస్తే ,,నేను. "ఏం చేస్తున్నావు ఇక్కడ వెధవా! పోఅవతలకి, శెలవులుఇవ్వటం చాలా గండంగానేఉంది, ఎప్పుడు తీస్తారోగాని స్కూలు'' అనితిట్టి క్రిందపడినడబ్బా

తీస్తుండగా నేను అగదినుండి ఇవతలకివచ్చేశా. కాసేపటికి ఆమెవచ్చిపడుతుంది. నేను ఈమాట చదివప్పుడుగాకుండా చేసుకుందామని మళ్ళీవెళ్ళి జాగ్రత్తగా నిదానంగా వెదకగా వెదకగా ఆగోధుమ ఉన్న డబ్బాదొరికింది. అందులోఉన్నది కాస్తాతీసి ఒకచోట పెట్టుకున్నా. కుంపటికోసం వెతికేశా గాని అది అగదిలోలేదు. బయటఉందేమో అని చూస్తే వుంది. దాంట్లోకి బొగ్గులుకావాలి. కాని ఇంటిలోలేవని నాకు బాగతెలుసు. కాని నాఅదృష్ట వశాత్తు మాప్రక్కింటివారు అరవేసుకున్నవాటిలో కాసిన్నితీసుకుని కొంచెం తడిగావున్నా కిరసనాయిలుపోసి అంటించేసరికి పెద్దపెద్ద మంటలు బయలుదేరాయి. భయంతో విసనకఱ్ఱ ఆకుంపటి మీదకప్పాను. కాసేపున్నాక చూస్తినికదా అది కాలిపోయింది. నా తెలివితక్కువకి విచారించా. గబగబా కుంపటిఅంటించి అనూకలో సగానికి పైగా పోసేసి నేతిపోపుతో, నిమ్మకాయ సమ్మేళనముతో ఒకటోరకంగా తయారుచేస్తున్నా. మధ్యమధ్య కాస్తకాస్త నోరు, చెయ్యి కాలిపోతున్నా లక్ష్యంచెయ్యకుండా భక్షిస్తున్నా. కాదు రుచిచూస్తున్నా ఎలాగో తంటాలుపడి ఉప్మా తయారుచేసి త్వరగా విసనకఱ్ఱసహాయంవల్ల చల్లార్చి తిన్నానుగదా. ఫస్ట్! ఉడిపిహోటల్‌లో కూడ ఇలా తయారుచెయ్యలేదని అనుకున్నా ఇంతట్లో మాప్రక్కింటివారబ్బాయి బయ్యేస్వరరావ్ కనపడి దొంగవెధవా" నాక్కూడా కాస్తపెట్టు లేకపోతే మీఅమ్మతోచెప్తా" అనేటప్పటికి భయపడి వాడికికూడసర్ది వాడినిసంతృప్తిపఱచి సాగనంపి మిగిలింది గిన్నెతోసహా నాకేసి యథాప్రకారంగా అగిన్నె తోమేసి దానిస్థానంలో ఉంచేసి, మిగతావాటివికూడ వాటివాటిస్థానాల్లో పెట్టేసి అగదిని ఇదివరకులాగ అనుమానము కల్గించనివిధంలో శుభ్రపరచి అడబ్బాలోనే దొరికిన పావలాకాసుతో మేటనీకి వెళ్ళిపోయా.

మర్నాడు మాఅమ్మ తెల్లవారకట్లేలేసి వంటవండేసింది. అందరూ స్నానాలుచేశాం, నాచేత మామిడాకులు తెప్పించి గుమ్మాలకి ధరింపజేశారు ఇల్లంతా శుభ్రంగాఅలికారు గోమయంతో ఇదంతా శ్రీసత్యనారాయణ వ్రతము చేయబోతున్నారని ప్రకటిస్తోంది. మాతల్లిదండ్రులు పీటమీద కూర్చున్నారు. వేంకటేశ్వరదీపారాధన ముందు చిరుగుతోంది నాకు సత్యనారాయణప్రసాదం అంటే బలేయిష్టం. ఎప్పుడువ్రతం పూర్తిఅవుతుందా అని వేచియుండి ఆయన్నె వ్రతంత్వరలో పూర్తయ్యేటట్టుచేస్తే ఒకవ్రతం చేసుకుంటానని మ్రొక్కుకున్నాను. ఇంతట్లో మా అమ్మమ్మవచ్చి, "ఒసే అమ్మాయీ. గోధుమనూక ఎక్కడుందే ప్రసాదం చెయ్యాలి" అంది. నాకు నిన్నటిసంగతి జ్ఞాపకం వచ్చింది. మాఅమ్మ "అలమారులో పై అరలో వోవల్‌టిన్‌డబ్బాలో వుంటుంది చూడవే" అని పూజచేస్తోంది. అమాటలువినేసరికి భయంవేసింది గుండెలుదడదడమన్నాయ్, మాఅమ్మ గబగబా వచ్చి "ఒసేవ్! ఏదీచూడు! దీంట్లోలేదు. ఈ గుప్పెడు ఏంచాలుతుందే" అనిఅడిగి తిట్టబోయింది. మాఅమ్మ తెల్లబోయింది. అడబ్బాలోకి చూసింది. నేనూ దొంగతనంగాచూశా. నాకు తెలుసుగా- నిన్న నేనే అనూకతో చేశానని.

అది శ్రీ సత్యన్నారాయణ ప్రసాదంకోసం దాచిందని తెలుస్తే నేను ఉడిపి ఉప్మా చెయ్యకపోదును. కాని సంగతి ఇదీ! .... మా అమ్మమ్మ "ఇంకెక్కడైనా ఏమైనాఉందా?" అని అడిగింది ఆత్రంగా, మాఅమ్మ "లేదే. అదే జాగ్రత్తగా దాచా. ఎవళ్లుతీశారో ఏమో" అని విచారంగా జవాబు యిచ్చింది వెంటనే బయ్యేశ్వరావు ఆ వెధవ (లంచం యిచ్చినాసరే దాని సంగతే మర్చిపోయాడు, అప్పుడే వెధవ) గబుక్కుని లేచి "ఏమండోయ్ పిన్నిగారూ! నిన్న మావాడు ఉప్మా చేశాడు. ఆ నూకతోటే గాబోల్ను" అనేసరికి నా పరిస్థితి తారుమారై చీవాట్లుతిని బజారుకి నేనే పోయి గోధుమనూక అరనిముషంలో సైకిలు మీద తేవడం అయింది!